443) ముఖారి

ప॥ నాకు నీవు గలవు హరి నాలోపలనుండి। పైకొని యిన్నియు బదుకనీవయ్యా॥

చ॥ పసిగొని ఋణానుబంధముకొలదే। పసులును బడతులు బహుసుతులు।
వసముగావు తమవంతులు దీరిన। పసగా నవియే బదుకనీవయ్యా॥

చ॥ పెనగొని భటులకు బెట్టినకొలదియు। పనులును గీర్తులు పంతములు।
అనువులు దప్పను అవి గతమైతే। పనివడి యివియే బదుకనీవయ్యా॥

చ॥ కడుసందలను కాలముకొలదే। బడిబడి జవులై ఫలియించు।
యెడవక శ్రీవేంకటేశు డిచ్చె నివే। పడసితి మివియును బదుకనీవయ్యా॥